# విభిన్న రంగాల్లో బాలికలదే ప్రథమ స్థానం




5లో..



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శనివారం 25, జనవరి 2025 పేజీలు 13

# కాంగ్రెస్ నాయకులే మదనపడుతున్నారు

## మంత్రులు, ఎమ్మెల్యేల మాటలకు పొంతనలేదు

### ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోను. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా



2లో..

పరకాల, జనవరి 24, ప్రజా జ్యోతి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి దమ్ముంటే సంవత్సర కాలంలో పరకాల నియోజకవర్గంలో నీ మార్క్ ఏంటో చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పరకాల పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఐదేండ్ల ప్రజలు అవకాశం ఇస్తే ఏడాదికే ఐదేండ్లలో రావాల్సిన వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం మూట కట్టుకుందని, ఎక్కడైన ప్రజలు ఇబ్బందులు పడతారు..

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కోడిగుడ్లు, టమాటాలతో దాడి

**కమలాపూర్ గ్రామ సభలో ఉద్రిక్తత..!**

**కౌశిక్ రెడ్డి కాన్వాయ్ పై చెప్పులు విసిరిన కాంగ్రెస్ నేతలు**

**రంగంలోకి దిగి ఇరువు వర్గాల నేతలను అడ్డుకున్న పోలీసులు**

**గ్రామ సభలో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదు: కౌశిక్ రెడ్డి**

కమలాపూర్ జనవరి 24 ప్రజా జ్యోతి న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ఇటు ప్రజల నుంచి, ప్రతిపక్షాల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి.

2లో..



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కోడిగుడ్లు, టమాటాలతో దాడి





మొదటి పేజీ తరువాయి

శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రశ్నిస్తుండగా కొందరు కాంగ్రెస్ నేతలు ఒకసారిగా కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామసభలో గుడ్లు, టమాటాలతో విరుచుకుపడ్డారు. ఒక్కసారిగా విసరడంతో అధికారులకు కోడిగుడ్లు తగిలి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే గమనించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఘటనపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగంలోకి దిగిన కాజీపేట ఏసిపి తిరుమల్, కమలాపూర్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను అడ్డుకున్నారు. కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేస్తుంటే కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 1450 లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కేవలం 50 ఇండ్లు మంజూరు చేస్తే మిగతా వారి పేర్లు ఎందుకు ఎలిజిబుల్ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝూన్సీ రవీందర్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉంటూ అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని అనడంతో కాంగ్రెస్ నేతలు కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కౌశిక్ రెడ్డి ఆగ్రహిస్తూ నిన్న మొన్నటి దాకా మా పార్టీలో ఉంటూ ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి మాట్లాడ సిగ్గు లేదా అని విమర్శిస్తూ పర్శ పదజాలాన్ని ఉపయోగించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు కోడిగుడ్లు టమాటాలతో దాడి చేయడంతో కౌశిక్ రెడ్డి గమనించి స్టేజి దిగి వెళ్లిపోయారు. కౌశిక్ రెడ్డి కాన్వాయ్ వెళుతుంటే కాంగ్రెస్ నేత బూట్ షూ తీసి విసిరిడంతో కాన్వాయ్ పై పడింది దీంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొడంతో రంగులు దిగిన పోలీసులు పరిస్థితి చక్కబెట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎసిపి, సిఐలు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ సభ పూర్తయ్యేల చర్యలు చేపట్టారు. ప్రజలకు చేరాల్సిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఓపెవు చేరేలా చేస్తుంటే రాజకీయ లబ్ధి కోసం ప్రజలను అధికారులను చిన్నబిన్నం చేస్తూ రాజకీయ నాయకులు ఉద్రిక్తత పరిస్థితులకు దారితీస్తూ వారు వ్యవహరిస్తుంటే ప్రజలు అసహనం వ్యక్తం చేసే పరిస్థితికి కమలాపూర్ గ్రామసభ ఉదాహరణగా మారింది. రాజకీయ నాయకుల లబ్ధికోసం ప్రజలను, అధికారులను ఇబ్బంది పెట్టడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు.

# కాంగ్రెస్ నాయకులే మదనపడుతున్నారు



మొదటి పేజీ తరువాయి

ఐదేండ్లు ప్రజలు అవకాశం ఇస్తే ఏడాదికే ఐదేండ్లలో రావాల్సిన వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం మూట కట్టుకుందని, ఎక్కడైన ప్రజలు ఇబ్బందులు పడతారు.. కష్టపడతారు కానీ కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీకి చెందిన నేతలు..కార్యకర్తలే ఆ ప్రభుత్వానికి ఎదురు తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. గతంలో ప్రజాపాలనలో డెబ్బై ఆరు ప్రశ్నలతో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు.ఇప్పుడేమో మళ్లీ గ్రామసభల పేరుతో మళ్లీ దరఖాస్తులు తీసుకోవడంపై ప్రజలు గ్రామాల్లో ఎదురుతిరుగుతున్నారు. పరకాల ప్రజలకోసం నన్ను బచ్చాగాడన్న.. లుచ్చగాడన్న పడతాను కానీ పరకాల ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకొను. ఎమ్మెల్యే కు దమ్మొంటే సంవత్సర కాలంలో పరకాల నియోజకవర్గంలో నీ మార్క్ ఏంటో చెప్పాలి. కళ్యాణలక్ష్మిలో లంచాలు తీసుకుంటున్నారు. రేషన్ కార్డుల మంజూరుకోసం లంచాలు తీసుకుంటున్నారు. పదేండ్ల పాలనలో నేను కానీ నా పార్టీ నేతలు పైసలు తీసుకోలేదు. కానీ మీరు ఇల్లు కడితే పైసలు అడుగుతున్నారు. కళ్యాణ లక్ష్మీకోసం అడుగుతున్నారు. వీటిని మా పార్టీ శ్రేణులు అడ్డుకుంటారు. ఇప్పటితో ఆగకపోతే రోజా ఆధారాలతొ పత్రికలకు..ఎలక్ట్రానిక్ మీడియాకు అందచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ మార్కెట్ చైర్మన్, సొసైటీ చైర్మన్లు కమిటీ సభ్యులు, పరకాల, పరకాల పట్టణ, నడికుడ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రసాభాసగా గ్రామసభ

**వంద రోజులు పని చేసిన ఆత్మీయ భరోసా నోచుకోలేమా ప్రజల ఆందోళన, ఇండ్లు ఉన్నవాళ్లే అర్హుల అంటూ శాపనార్థాలతో అట్టుడికిన గ్రామసభ,**



**శాయంపేట జనవరి 24 ప్రజా జ్యోతి :** పత్తిపాక శాయంపేట గ్రామాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ప్రజా పరిపాలన రాసాభాసగా ముగిసింది. గ్రామ పంచాయితీ కార్యదర్శిల అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సభకు స్పెషల్ ఆఫీసర్ రంజిత్ కుమార్, ఆర్ ఐ రమేష్ హాజరయ్యారు. ఈ సభకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, పథకాలకు సంబంధించిన అర్హుల లిస్టు అధికారులు చదువుతుండగా ప్రజలు అడ్డుకున్నారు. 100 రోజుల ఉపాధి హామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా లిస్టులో పేరు రాలేదంటూ అధికారులను నిలదీశారు. ఇండ్లు ఉన్నవాళ్లకే లిస్టులో పేరు రావడం ఏందంటూ అధికారులపై మండిపడ్డారు. ప్రభుత్వం అర్హులకు మాత్రమే పథకాలు అందజేయాలంటూ చెపుతుంటే అధికారులు మాత్రం ఇండ్లు ఉన్న వాళ్లకే అర్హులాగా లిస్టులో ప్రకటిస్తున్నారంటూ ఆందోళనకు దిగారు. ఎవరికోసం ఈ ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తున్నారు అంటూ నిలదీశారు. లిస్టులో రానివారు ఇప్పుడు దరఖాస్తు పెట్టుకుంటే మళ్లీ లిస్ట్ అవుట్ ఎప్పుడు చేస్తారంటూ మండిపడ్డారు. ప్రజలను పరేషాన్ చేయడమే ఈ గ్రామ సభలు తప్ప నిజమైన అర్హులకు పథకాలు అందడం లేదంటూ ప్రజలు మండిపడ్డారు. ఎంపిక పాదదర్శంగా జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 2023 – 24వ సంవత్సరం నిబంధనలను తొలగించాలి,

**ఎంపీడీవో కి బి ఎస్ ఎస్ సంఘం నాయకుల వినతి,**

**శాయంపేట జనవరి 24 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 2023 – 2024 వ సంవత్సరం నిబంధనలను తొలగించాలి, ఉపాధి హామీ పని చేసిన ప్రతి ఒక్కరికి అర్హత కల్పించాలి అంటూ బి ఎస్ ఎస్ వ్యవస్థాపకులు మారపల్లి క్రాంతి కుమార్, జిల్లా నాయకులు మారేపల్లి విజయ్ కుమార్, శుక్రవారం స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023–2024 సంవత్సరంలో పనిచేసిన కూలీలకు మాత్రమే సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగింది.ఈ నిబంధన పెట్టడం వల్ల సంవత్సరాల తరబడి ఉపాధి హామీ పనిచేసి 2023 – 2024 వ సంవత్సరంలో ఆరోగ్య రీత్యా కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల ఈ సంవత్సరంలో పనిచేయని వారు అనేకమంది ఉన్నారు, ఇప్పుడు ఈ నిబంధన పెట్టడం వల్ల కొద్ది మందికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది, ఇంతకాలం పని చేసిన వారికి ఈ పథకం వర్తించకపోవడం అనేకమంది కూలీలకు బాధ కలిగించే విషయం, కాబట్టి తక్షణమే ప్రభుత్వం ఈ నిబంధన పై పునరాలోచించి ఈ ఆర్థిక సంవత్సరం గడువును ఎత్తివేసి ఉపాధి పని చేసిన ప్రతి ఒక్క కూలికి సంవత్సరానికి 12,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.



# అర్హులకు అందరికి సంక్షేమ పథకాలు అందుతాయి

**హసన్ పర్తి,జనవరి-24(ప్రజాజ్యోతి):** పేదల సంక్షేమమే ఏజెండాగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని 65వ డివిజన్ లో ఉన్న ప్రజలు అధైర్య పడవద్దని అర్హులకు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యాల రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ చింతగట్టు పూర్వ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రజా పాలన గ్రామసభ ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యాల రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా వస్తాయని అన్నారు. ఎవరైతే ప్రజా పాలనలో అసలు దరఖాస్తు చేసుకోలేని వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి అర్హులకు



ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం అందుతుందని తెలిపారు. ప్రజాపాలన ప్రజల వద్దకే పాలన కాబట్టి ఎవరు కూడా అధైర్య పడవద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక కార్పొరేటర్ దివ్యరాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, 65వ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గౌరె కిరణ్ కి పితృ వియోగం

**హసన్ పర్తి,జనవరి-24(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తి గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గౌరె కిరణ్ తండ్రి గారైన గౌరె సారయ్య అకాల మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. కార్యక్రమం లో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగలి వెంకట్రాం నరసింహ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ



సర్పంచ్ విజయ్ కాంగ్రెస్ నాయకులు తొకల లక్ష్మారెడ్డి, శ్రీరాం, మదన్ , ఎల్ఐసి వెంకన్న, గ్యాస్ సునీల్, శ్రీనివాస్, ఆనంద్, రాజు నాయక్, నరసింహ రాములు, యూత్ నాయకులు సౌరం చరణ్ తేజ, తో పాటు తదితరులు పాల్గొన్నారు.....

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**హసన్ పర్తి,జనవరి-24(ప్రజాజ్యోతి):** యువజన కాంగ్రెస్ నాయకులు వరంగల్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బండి సాంబరాజు తల్లి గారైన బండి లక్ష్మి బైరాన్ పల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన బండి లక్ష్మీ గారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి లక్ష్మీ గారి చిత్రపటానికి పూలమాల వేసిన హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, బైరన్ పల్లి గ్రామ పార్టీ



అధ్యక్షులు కల్లబోయిన కుమారస్వామి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగనబోయిన రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్ మునుపెల్లి, కాంగ్రెస్ నాయకులు నదునూరు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు..

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 24, ప్రజా జ్యోతి.**

హనుమకొండ జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్లో క్రీడల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్, వివిధ క్రీడా సంఘాల నాయకులతో క్రీడాబివృద్ధిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్ఎస్ లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్ హాల్, స్విమ్మింగ్ పూల్ రిపేరింగ్ పనులు, మౌలికవస్తులపై చర్చించారు. అలాగే కొత్తగా నిర్మిస్తున్న రెజ్లింగ్ హాల్, కబడ్డీ హాల్ పనులపై సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జేఎన్ఎస్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్చించారు. అలాగే మున్సిపల్, కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. క్రీడా అవసరాలు కావాల్సిన ఫండ్స్ తీసుకురావడానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరదరాజేశ్వరరావు, సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, కుడా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా గ్రంథాలయం కు పదివేల చెక్కు అందజేత



**భీముదేవరపల్లి జనవరి 24 ప్రజా జ్యోతి...** ముల్కనూర్ ప్రజా గ్రంధాలయం కు ఉత్తరాలకై సుమతీ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ పదివేలచెక్కును మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ కు అందజేశారు. శుక్రవారం సుమతి రెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఐ.రాజశ్రీ రెడ్డి ముల్కనూర్ ప్రజాగ్రంథాలయం అధ్యక్షులు వంగ రవిందర్ కి పోటీ పరీక్ష పుస్తకాల కోసం పదివేల రూపాయల చెక్కుని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మూల రాము తో కలిసి అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాయకులు దార్న శ్రీనివాస్ , సురేందర్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో వెన్నెలల ఒక ఆడపిల్ల ఉండాలి

**వంగర గురుకులంలో బాలికల దినోత్సవం**



**భీమదేవరపల్లి జనవరి 24 ప్రజా జ్యోతి...** కొంగర గురుకుల బాలికల పాఠశాలలో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలం లోని వంగర బాలికల గురుకులంలో శుక్రవారం బాలికల దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులు డా. రహమాన్, రూబీనా హాజరై మాట్లాడారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తూ బాల, బాలికల మధ్య అసమానతలను దూరం చేయాలన్నారు. బాలికల హక్కులు విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగహన కల్పించారు. ఆడపిల్లలే నీ ఇల్లు ఆకాశం లేని చందమామ ఒక్కటే అని అందుకే ప్రతి ఇంటిలో వెన్నెలలా ఒక ఆడపిల్ల ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల నాటిక, పాటలు ఆకట్టుకున్నాయి.పాఠశాల ప్రిన్సిపాల్ అఫిన్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సైనిక్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి జనవరి 24 ప్రజా జ్యోతి....** సైనిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తకొండ గ్రామంలో మండలానికి చెందిన సైనికులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం కొత్తకొండ గ్రామంలో సైనిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో కొంతమంది సైనికులు, సైనిక కుటుంబాలు గ్రామ పెద్దలు, యువకులు హాజరయ్యారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ బార్డర్ లో సర్వీస్ పని చేస్తున్న సైనిక్ కుటుంబాలకి మేము ఎపుడు అండగా ఉంటామని తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.



# ఛలో సంగారెడ్డి సి పి ఎం మహాసభలను జయప్రదం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్**



**పాలకుర్తి జనవరి 24( ప్రజా జ్యోతి )** సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే సిపిఐ ఎం రాష్ట్ర మహాసభలు 25 నుండి 28 వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ సిపిఎం అని, విద్యార్థి. యువజన,మహిళ, వృత్తిదారుల,వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటిత రంగ కార్మికుల, మధ్యతరగతి ఉద్యోగుల,మైనార్టీల అన్ని రంగాల ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారాధ్యం వహించి సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. 25 నుండి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ పోటీపీలో సభ్యురాలు మాజీ ఎంపీ బృందా కారత్, పార్టీ పొలిటి బ్యూరోసభ్యుడు బివి రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాల్గొంటారని తెలిపారు.ఈ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఎదుగుదలకు ప్రోత్సహించాలి

**- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**

**- వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి**

**జాతీయ బాలిక దినోత్సవం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025 లో నగర మేయర్, జిల్లా కలెక్టర్ లతో కలిసి పాల్గొన్న మంత్రి**




వరంగల్ సిటీ, జనవరి 24 (ప్రజాజ్యోతి): ఆడపిల్లలను ప్రోత్సహించాలని, బాలికలను సమాజంలో ఎదగనివ్వాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం- 2025, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025 (ఈ నెల 1 నుండి 31 వరకు) ను పురస్కరించుకొని శుక్రవారం బల్దియా పరిధి 41వ డివిజన్ శంభునిపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రారంభించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డి డబ్ల్యూ ఓ రాజమణి, డి ఈ ఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎం వి ఐ జయపాల్ రెడ్డి బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేయించి, భేటీ బచావో బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడపిల్లల లింగ నిష్పత్తిని కాపాడటం వారికి విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం భేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చి పదేళ్ళ పూర్తి చేసుకుందన్నారు. బాలికలు లింగ వివక్షను అధిగమించి తమ కలలను సాధించుకునేందుకు ఈ కార్యక్రమం మెరుగైన వాతావరణాన్ని కల్పించిందని అన్నారు. బాలికలలో ఏకాగ్రత, సమన్వయం, పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే స్వాతంత్ర్యం వచ్చినట్లు గాంధీ తెలిపారని, నేడు అమ్మాయిలకు భద్రత అంతట కరువైందని, వయస్సుతో సంబంధం లేకుండా అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొబైల్ ఫోన్ల వల్ల మంచి కంటే చెడు ఎక్కువ ఉందని అమ్మాయిలను సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఇష్టపడి చదివి తల్లితండ్రుల ఆశయాలను సాకారం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని మంత్రి సురేఖ అన్నారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. అంతకుముందు బచావో బేటి పడావో అవగాహన ర్యాలీలో మంత్రి, కలెక్టర్ పాల్గొన్నారు. నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి, మేయర్, కలెక్టర్ లు జ్ఞపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల ఆరోగ్యం సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాలల్లో అందించడంతోపాటు డైట్ చార్జీలను కూడా పెంచిందన్నారు. ఈ సంవత్సరం బాలిక భవిష్యత్తుతో పాటు సంరక్షణకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చిన్నతనం నుండే తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. సమాజంలో మార్పు వచ్చినప్పుడే మహిళలకు రక్షణ ఉంటుందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సమాజంలో తల్లిదండ్రులు అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. పురుషులు చేయని కొన్ని కార్యాలను మహిళలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ తో అధిక దిగుబడి నాగుర్ల వెంకటేశ్వర్లు

**పరకాల, జనవరి 24, ప్రజా జ్యోతి.**




రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని, మారుతున్న వాతావరణాని కి అనుకూలంగా అధిక వైరస్ వంటి తెగుళ్లను తట్టుకొని నిలబడే మిర్చి విత్తనాలను రైతులు సాగు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. విమల్ సీడ్స్ వారి అఖండ 999 అనే నూతన మిర్చి వంగడాన్ని భూపాలపల్లి జిల్లా,రేగొండ మండలం,తిరుమల గిరి గ్రామానికి చెందిన ఊకంటి రఘుపతి రెడ్డి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్నారు.విమల్ సీడ్స్ వారి అఖండ 999 అనే వంగడం పరకాలలోని మల్లికార్జున ట్రేడర్స్ మరియు ఓంకారేశ్వర ట్రేడర్స్ ఎర్రం లక్ష్మణ్, ఎర్రం నాగ సత్యనారాయణల ద్వారా విక్రయించి రైతు పెట్టడం జరిగిందని 680 మంది రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ గుడి పండుగకు 50 వేల విరాళం అందించిన ఎస్సార్.అర్. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, జనవరి 24, ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని ఎస్సి కుల సంఘము పెద్ద మనుషులు వినతి మేరకు త్వరలో నిర్వహించనున్న దుర్గమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా శు క్రవారం గుడి పండుగకు 50,000 రూపాయలు ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరూ వినియోగించుకోవాలి

**- ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్**

**పర్వతగిరి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం గోరుగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలో నివసిస్తున్న అర్హులైన అందరూ లబ్దిదారులకు ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశంతో గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అర్హులైన పేదవాళ్లు వినియోగించుకొని దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్దిదారుల వివరాలను కార్యదర్శి దయాకర్ చదివి వినిపించారు, పథకాలలో పేర్లు రాని వారు దరఖాస్తులను కార్యదర్శి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య భగ్య నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, యూత్ నాయకులు మోహన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు బానోత్ రవికుమార్, రమేష్, వీరమ్మ, మైబు, కల్పన, బూత్ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# విభిన్న రంగాల్లో బాలికలదే ప్రథమ స్థానం

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 24, ప్రజా జ్యోతి.**

విభిన్న రంగాల్లో బాలికలు రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-భేటీ పడావో దశాబ్ధి(2015-2025) ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. రాణి రుద్రమదేవి పాలించిన జిల్లా ఇది అని పేర్కొన్నారు. జిల్లాలో ఎంతోమంది మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. మహిళా ఐఏఎస్ లు జిల్లాలోనే అధికంగా పనిచేశారని చెప్పారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదు అని, విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలే ప్రథమ స్థానం సాధిస్తున్నారని అన్నారు. సమాజంలో ఏదైనా కలుషితం కావచ్చు గాని ఒక్క తల్లి ప్రేమ మాత్రం ఎప్పుడు కలుషితం కాలేదన్నారు. ఆడపిల్లలకు తండ్రి పైనే ఎక్కువగా ప్రేమ ఉంటుందన్నారు. బాలికలకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి లింగ వివక్షతను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలను చదువు, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రోత్సహించాలన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వాలు, ప్రజల సహకారంతోనే అన్ని కార్యక్రమాలు సక్సెస్ అవుతాయన్నారు. సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఎంతో ప్రాధాన్యత ఉండేదన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేస్తూ బాలికలు చాలా మంచి ప్రదర్శనను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న కుటుంబాలుగా మారిపోయాయని, తల్లిదండ్రులు బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలికలు జాగ్రత్త అని చెప్పడమే కాకుండా బాలురకు బయటకు వెళ్ళినప్పుడు మీరు బాలికల జోలికి వెళ్లొద్దనే విషయాన్ని తల్లిదండ్రులూ తెలియజేయాలన్నారు. ఆధునిక యుగంలో పురుషులతో పాటు బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారన్నారు. బాలికలు కాన్ఫిడెన్స్ ని పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. బాలికలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని తొలుతా రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభించారని పేర్కొన్నారు. దేశంలో బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలికలు చదువులు, వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో బాలికలు వివిధ రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. బాలికలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చుట్టుఉన్న వారు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. బాలికలు క్రమశిక్షణ, పట్టుదలతో ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ఆస్ట్రోనాట్స్ కాగలుగుతున్నారని పేర్కొన్నారు. బాలికలందరికీ జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డిఈవో డి. వాసంతి మాట్లాడుతూ బాలికలు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాల్లో బాలికలు, మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. చదువులోనూ బాలికలు ప్రతిభను చాటాలన్నారు. మానసిక దృఢత్వంతో పాటు శారీరకంగానూ ఫిట్ గా ఉండాలన్నారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య పరంగా జిల్లాలో మహిళలకు వివిధ వైద్య సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలు మరింత రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల విద్యార్థినులు అద్భుతంగా సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. పాటలు పాడడంతో పాటు వివిధ గీతాలకు నృత్య ప్తదర్శనలు చేసి అలరించారు. విద్యార్థినుల ఆటాపాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యా, సాంస్కృతిక, క్రీడా విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు అతిథుల చేతుల మీదుగా శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టం నియమాలు, లింగ నిర్ధరణ చేస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యల గురించి తెలిపే పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్జెడీ ఝాన్సీ లక్ష్మీబాయి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, రాజేంద్రప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.





## హాస్యనటుడు బ్రహ్మానందం చే ఎన్ ఎస్సార్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



**దామెర, జనవరి 24, ప్రజాజ్యోతి:**

దామెర మండల శివారు దుర్గంపేట గ్రామపంచాయతీ పరిధిలోని, గూడెప్పాడ్ ప్రధాన రహదారిలోని ఎన్ఎస్సార్ డైరీ ప్రాంగణంలో నెలకొల్పబడిన ఎన్ రిచ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ముఖ్య అతిథి ప్రముఖ తెలుగు చలనచిత్ర హాస్య నటుడు పద్మశ్రీ బ్రహ్మానందం మరియు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కరకమలములచే ఘనంగా ప్రారంభించబడింది. తరువాత బ్రహ్మానందం గారు ప్లాంట్ మొత్తాన్ని తిరిగి చూడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ప్రజలు వివిధ రకాలైన జబ్బుల నుండి కాపాడుకునేందుకు డబ్బులకు వెనుకాడకుండా స్వచ్ఛమైన పరిశుభ్రమైన ఆరోగ్యదాయకమైన నీరును కోరుకుంటు న్నారన్నారు. ఇలాంటి తరుణంలో ఎన్ఎస్సార్ గ్రూప్ నుంచి వచ్చిన మరో అద్భుతం ఎన్ రిచ్ ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ అని, బొట్టు బొట్టులో ఆనందాన్ని, స్వచ్ఛతలో తాను బ్రహ్మానందాన్ని పొందానని, కష్టపడే తత్వం కలిగిన ఎన్ఎస్సార్ గ్రూప్ చైర్మన్ సంపత్ రావు గారంటే తనకు ఎంతో అభిమానం అన్నాడు. తరువాత స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అన్ని హంగులతో స్థానికంగా అత్యాధునిక పద్ధతులలో ఎన్ రిచ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం ఎన్ఎస్సార్ గ్రూప్ చైర్మన్ నాయినేని సంపత్ రావు గారు మాట్లాడుతూ.. తాను నెలకొల్పిన అన్ని సంస్థల లాగే ఎన్ రిచ్ ని కూడ ఆదరించాలని ఎన్ఎస్సార్ నాణ్యతకి చిరునామా అని, నాణ్యతలో ఎక్కడా రాజీపడేది లేదని, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక పరికరాలతో నీరును శు ద్ధి చేసి, ఖనిజ లవణాలతో కూడిన స్వచ్ఛమైన నీరును తమ ఎన్ రిచ్ ప్లాంట్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అలాగే పరకాల ఏసీపి సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ఎన్ఎస్సార్ వినియోగదారులకు విశ్వాసం అని చెప్పారు. అనంతరం అతిథులను ముఖ్య అతిథిని ఎన్ఎస్సార్ గ్రూప్ చైర్మన్ నాయినేని సంపత్ రావు గారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇంకా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వినియోగదారులు, ఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి.

**మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్.**

**పరకాల, జనవరి 24, ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 తేదీ నుండి అమలుపరచడంలో భాగంగా పరకాల పట్టణంలోని 9, 10, 11, 21 వార్డులలో స్థానిక మాదారం ప్రాథమిక పాఠశాలలో గ్రామసభ నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సుష్మ పాల్గొని వారు మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగనున్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని అర్హత కలిగిన ప్రతి వ్యక్తి దరఖాస్తులను పరకాల మున్సిపల్ కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, పోరండ్ల సంతోష్, తాహసిల్దార్ వెంకట భాస్కర్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ -

### – ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

### – పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్

**వరంగల్ సిటీ, జనవరి 24 (ప్రజాజ్యోతి):** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా ఎ అక్షర, డీఈఓ గా ఎం సాత్విక్, ఎంఇఓ గా ఎం కారుణ్య శ్రీ, ఛైర్ పర్సన్ గా బి లాస్య మరియు ఉపాధ్యాయులుగా ఆర్ నిఖిత, అర్షియా, నిత్యశ్రీ, రఘు, వర్షిత్, కాజల్ చౌహాన్, వర్షిత , గౌరీశ్వర్, సాయిప్రియ, లక్ష్మిప్రసన్న, ఈశ్వర్, మైథిలి, అఖిల, మహిత, అర్బాజ్ , సాయి వరుణ్, శశాంక్, సంతోష్ తదితరులు వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు యు అశోక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందన్న కొఠారి వ్యాఖ్యలు అక్షర సత్యం అని అన్నారు. పాఠశాలల్లో స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించటం వలన విద్యార్థులకు మంచి పరిపాలనా అనుభవం కలుగుతుందని, మంచి




పౌరులుగా ఎదుగుతారని, అదే సమయంలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకున్న అంకిత భావం, చిత్తశుద్ధి అర్థమవుతుందని తెలిపారు. తరగతి గదిలో ఎలా వ్యవహరించాలో నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగటానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మాకు ఎంతో అనుభూతినిచ్చిందని, ఇక నుండి తరగతి గదుల్లో క్రమశిక్షణతో ఉండి, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు బాగా విని, మంచి పౌరులుగా తయారవుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీ వీరాచారి, సి హెచ్ ప్రవీన్ కుమార్, టీ సునిల్ కుమార్, టి జ్యోతి, ఎన్ మాధవి, బి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ హోటల్ ప్రారంభం

### – ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ సిటీ, జనవరి 24 (ప్రజాజ్యోతి):**



నగరంలోని రంగశాయిపేటకు చెందిన ముక్కెర నాగార్జున బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ కృష్ణ హోటల్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బక్కీ రంజిత్, కర్నె రవీందర్, ఆరె కార్తీక్, దూదె పరమేష్, రాకేష్, వినయ్, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా న్యాయవాది బండారి విక్రమ్ గౌడ్

**వర్ధన్నపేట జనవరి 24 (ప్రజా జ్యోతి):** ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన న్యాయవాది బండారి విక్రమ్ గౌడ్ ను నియమిస్తూ గురువారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం



నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ... వరంగల్ జిల్లాలో ఏ కార్మికుడికైనా విధానపరమైన అన్యాయం జరిగినా లేదా లేబర్ కార్యాలయంలో లేదా ఇతర కార్యాలయాలలో వీరికి సంబంధించిన ప్రభుత్వ పనులు నిర్లక్ష్యం జరిగినట్లయితే ఈ ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ కార్మిక విభాగాన్ని సంప్రదించినట్లయితే పూర్తిస్థాయిలో మీకు న్యాయం చేసే వరకు ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ లీగల్ సెల్ మీకు సహకారంగా ఉంటుందని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేయకపోతే పథకాలు రావు అనే అపోహలు సృష్టిస్తున్నారు

### – వాటన్నింటినీ ప్రజా క్షేత్రంలో బి ఆర్ ఎస్ పార్టీ పటాపంచల్ చేయడం ఖాయం

### – బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు

**పర్వతగిరి, జనవరి 24 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ నాయకులు,సియం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలను,రైతులను అబద్దాలతో మళ్ళీమళ్ళీ మోసం చేస్తున్నారని బిఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రము లోని బి ఆర్ యస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామ సభలలో ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు అనే పథకాలను అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దాటి వేయడానికి పథకాలను అడ్డం పెట్టి స్థానిక ఎలక్షన్లలో ప్రజలు ఓట్లు వేయకపోతే పథకాలు రావు అనే అపోహలు సృష్టిస్తున్నారని వాటి అన్నింటిని ప్రజా క్షేత్రంలో బిఆర్ యస్ పార్టీ పటాపంచల్ చేస్తుందని అన్నారు.మాజీ ఎంపిటిసి మాదుగుల రాజు మాట్లాడుతూ ఎన్నో అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టి సీఎంగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి రాగానే ప్రజాపాలనపై దృష్టి పెట్టకుండా కాళేశ్వరం బ్యారేజ్, కవిత అరెస్ట్,



సినిమా హీరో అల్లు అర్జున్ వివాదం, కేటీఆర్ ఈ కార్ రేసులో వంటివి వాటిని ప్రజల ముందు షోలు వేస్తూ ప్రజలను మోసగిస్తూ ప్రజాపాలనకు పడక వేస్తూ వచ్చారని అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం ఆరు పథకాల పేరుతో గ్రామసభలు నిర్వహిస్తూ అప్లికేషన్ చేసుకున్న వారి పేర్లనే గ్రామ సభల్లో చదివిస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లూనావత్ కమల పంతులు, మాజీ ఏఎంసి డైరెక్టర్ యుగంధర్ రావు,మాజీ సర్పంచులు చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, బానోతు వెంకన్న,బొబ్బాల జనార్దన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బరిగెల విజయ,కంటేం యాకాంతం,చింతల శ్రీనివాస్,బర్ల రాజశేఖరరెడ్డి, బోట్ల భాస్కర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

### సామాజిక కార్యకర్త తిప్పనపల్లి.రాంబాబు

**వెంకటాపురం,జనవరి 24(ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం ఉంచాలని శుక్రవారం సామాజిక కార్యకర్త తిప్పనపల్లి.రాంబాబు తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆదివారం 26న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న గణతంత్ర వేడుకల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసేలా ఉత్తర్వులు జారీచేయాలని వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.రెండు సంవత్సరాల,పదకొండు నెలల,18 రోజులు అహోరాత్రులు శ్రమించి తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా భారత రాజ్యాంగ అభ్యున్నతిని కాంక్షించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించడం జరిగిందని



అన్నారు.తద్వారా ప్రతి భారతీయుడు సగర్వంగా తలెత్తుకొని మేము భరతమాత బిడ్డలమని జనవరి 26 నాడు గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు.స్వాతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో ఆ మహనీయులు చిత్రపటం లేకపోవడం శోచనీయం అన్నారు.ఇలాగేనా భారత రాజ్యాంగ నిర్మాతకు మనం ఇచ్చే గౌరవం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనుండైన ప్రతి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం ఉండే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటీ, జనవరి 24 (ప్రజాజ్యోతి):** భారత రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు నగరం లోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆహార పొట్లాలు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొలుగొడ్డు శ్రీనివాస్, పుష్ప తలయ, ఉమ్మడి వరంగల్ జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షులు మార్క రవి గౌడ్, మరియు వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు ఎరుకొండ వినయ్, శారు, బోల్లోజు శ్రీనివాస్, ఎం.డి షారూక్, వాంకుడొత్ తరుణ్, వెంకటేష్,




అరవింద్, మణికంఠ, ఎం.డి అబ్బాస్, వినయ్, మహేష్, సంతోష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.. భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా యువసేన సభ్యులు భద్రకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు నాగరాజు శర్మ, అరవింద్ శర్మ లు రవిచంద్ర గోత్రనామాలతో పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




# రాజకీయ పార్టీలకు తలొగ్గకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

### – పని దినాలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**గార్ల, జనవరి 24(ప్రజా జ్యోతి):** గార్ల:అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయాలని సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి డిమాండ్ చేశారు.మంగపతిరావు భవనంలో గురువారం జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సత్యవతి మాట్లాడారు. గ్రామ సభలలో తీసుకున్న ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో సర్వే చేసి రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు,ఎ.వీరాస్వామి,కార్యకర్తలు యం.అశోక్, ఎస్.నాగరాజు, ఎస్.ఉమావతి, టి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కల్లబొల్లి మాటలు చెప్పి కాలం గడుపుతున్న ప్రజాపాలన ప్రభుత్వం

**మంగపేట బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ**

**మంగపేట, జనవరి 24(ప్రజా జ్యోతి ):**కల్లబొల్లి మాటలు చెప్పి కాలం గడుపుతున్న ప్రజాపాలన ప్రభుత్వం అని బిఆర్ ఎస్ మండలఅధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పదేండ్లలో రేషన్ కార్డులో ఏమీ ఇయ్యలేదని చెప్పుతున్న కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవలసిన విషయం బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో నాలుగు లక్షల పదివేల రేషన్ కార్డులను ఇచ్చిన విషయాన్ని వారు తెలుసుకొవాలి అని అన్నారు.2010లో ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క హయాంలో నాగయ్య భార్య శాంత కు అంగన్వాడి టీచర్ ఉద్యోగం ఇప్పించామని, చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు 2010లో ఏ ప్రభుత్వం అధికారం లో ఉందొ తెలుసుకోవాలి అని అప్పుడు సీతక్క ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకోవాలి అన్నారు.గ్రామసభలో పెట్టి అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరామ్మ ఇల్లు,రైతు భరోసా ఇస్తామని చెప్పుకునే మీరు రాష్ట్రంలో మీ పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగా వేదికల మీద మా పార్టీ కార్యకర్తలకే ఇచ్చుకుంటామని చెప్పుతున్నారు. మీరు రాష్ట్రంలో జరుగుతున్న గ్రామసభల వ్యవహారాన్ని చూస్తలేరా ఇది మీ కండ్లకు కనపడటం లేదా ప్రజలంతా కూడా గ్రామసభలలో ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న విషయం నిజం కాదా?గ్రామ సభలలో అధికారులు ఒక్కొక్క గ్రామనీకి 600నుడి 900 ఇల్లు ఆయా గ్రామాలలో ఉన్నటువంటి అర్హులను బట్టి పేర్లను చదువుతున్నారు కానీ మీ ప్రభుత్వం,మంత్రులు బహిరంగ వేదికల మీద నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పుతున్నారు ఆ విధంగా లెక్కిస్తే మన నియోజకవర్గంలో పది మండలాలు ఉన్నాయి కొత్తగా ఏర్పడిన మల్లంపల్లితో కలిపి పది మండలాలకు 3500 ఇళ్లలో డివైడ్ చేస్తే



మండలానికి వచ్చే ఇల్లు ఎన్ని? గ్రామానికి వచ్చే ఇండ్లు ఎన్ని మీరు ఇచ్చేటి ఎన్ని గ్రామంలో అర్హుల పేరు చదువుతున్నారు కానీ మీరు ఇచ్చే 3500 ఇల్లు నియోజకవర్గంలో ఏ మూలకు కూడా సరిపోతాయి ఇవన్నీ కూడా ఆలోచించుకోకుండా మా జిల్లా పార్టీ అధ్యక్షులైన కాకులమర్రి లక్ష్మణ్ బాబు మీద విమర్శలు చేస్తే సహించేది లేదు.నిన్న కన్నాయిగుడెం లో జరిగిన సంఘటనలో రెచ్చగొడితే రెచ్చిపోవడానికి కుమ్మరి నాగేశ్వరరావు అనే వ్యక్తి చిన్నపిల్ల వాడు కాదు వారికి అవగాహన ఉన్న వ్యక్తి వారికి అర్హుల లిస్టులో వారి పేరు లేనందున వారు ఆ విధంగా చేశారు. తప్ప బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టి రెచ్చిపోయి జరిగిన సంఘటన కాదు అనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గమనించాలి .ఈ విషయాలన్నీ తెలియకుండా మా జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మీద నోటికొచ్చినట్టు విమర్శలు చేయడం సరైన చర్య కాదని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, సొసైటీ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ , జిల్లా నాయకులు తాటి కృష్ణ, కుర్బాన్ అలీ,సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, చిట్టిమల్ల సమ్మయ్య,మండల ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి,కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీమా ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినోత్సవం

**వరంగల్ సిటీ, జనవరి 24 (ప్రజాజ్యోతి):**

బీమా ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినోత్సవాన్ని శుక్రవారం నగరంలోని ఎల్ఐసి వరంగల్ -2 బ్రాంచి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. లియాఫి-1964 బ్రాంచి అధ్యక్షులు పబ్బా రాజా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా లియాఫి 1964 డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్, ఆలిండియా నాయకులు వై వి కృష్ణారావు చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పబ్బ రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ 1945సం. జనవరి 24 వ తేదీన ఎస్ ఎస్ అలీ నాయకత్వంలో ఏజెంట్ల పరిరక్షణ దినోత్సవాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. నాటినుండి నేటి వరకు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని లియాఫీ 1964 యూనియన్



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ బ్రాంచి ముఖ్య సలహాదారు మల్లాడి రాజిరెడ్డి, శ్రీనివాసచారి, కుమార స్వామి, తిరుపతి, కోటేశ్వరరావు, శ్రీను, సత్యనారాయణ రఘునా రెడ్డి, ఇంద్రారెడ్డి, సంతోష్, సోమయ్య, సంపత్, శ్రీనివాస్, అశోక్ శ్రవణ్, వీరస్వామి, రమేష్, అరుణ్, భరత్, సురేష్, మహిళా నాయకురాలు సునీత, శ్రావణి, సరిత, రజని మరియు వందమంది ఏజెంట్లు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమి కొడతారు

**బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు షేక్ కుర్బాన్ అలీ**

**మంగపేట, జనవరి 22(ప్రజా జ్యోతి ):**బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తే ములుగు జిల్లా ప్రజలు తరిమి కొడతారు అని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు షేక్ కుర్బాన్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిపోయిన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీలతోపాటు 6 గ్యారెంటీలలో ఏ హామీ కూడా సరిగ్గా అమలు చేయలేని మీరు బిఆర్ఎస్ పార్టీని విమర్శించేది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించింది తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,వికలాంగులకు పెన్షన్లు, రైతుబంధు, రైతు భరోసా, కెసిఆర్ కిట్లు, విద్యార్థులకు స్కాలర్షిప్లు, గురుకులాలు, దవఖానాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీని మీరా విమర్శించేది?కన్నాయిగూడెం మండలంలో నిన్న జరిగిన ప్రజా పాలన గ్రామసభలో నాకు ఇల్లు రాలేదని కుమ్మరి నాగేశ్వరరావు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. మీరు ఇల్లు ఇచ్చినట్లయితే అతడు పురుగుల మందు ఎందుకు తాగుతాడు దానికి లక్ష్మణ్ బాబు ప్రేరేపించే విధంగా మాట్లాడినాడు అనడం సిగ్గుచేటు మీపార్టీ చేతగానితనం లక్ష్మణ్ బాబు మీద బురద చల్లే విధంగా విమర్శలు చేస్తే ములుగు జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోరు మీకు బుద్ధి చెబుతారు.ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు కానీ ఒక రేషన్ కార్డు కానీ రైతు భరోసా కానీ ఎక్కడ ఇవ్వలేదు పరిపాలన చేతకాని మీరా మా జిల్లా అధ్యక్షుడిని విమర్శించేది? ములుగు జిల్లాలో ఎవరికి ఆపద వచ్చిన నేను ఉన్నానని అడిగిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సహాయం చేసే లక్ష్మణ్ బాబు ని విమర్శిస్తే స్వచ్ఛందంగా ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుంది అనిఅన్నారు.గుడ్ల దేవేందర్ లక్ష్మణ్ బాబుని విమర్శించే స్థాయి నీకు లేదు ప్రజా క్షేత్రంలో నీతో మాట్లాడటానికి కన్నాయిగూడెం మండలంలోని మా గ్రామ స్థాయి కార్యకర్తలు చాలు కాంగ్రెస్ పార్టీ పెద్దల మన్ననలు మెప్పులు పొందటానికి మా జిల్లా అధ్యక్షుడిని విమర్శించే స్థాయి నీది కాదు లక్ష్మణ్ బాబు ప్రజలకు చేస్తున్న సహాయంలో నీవు ఎంతమందికి సహాయం చేసావో చెప్పగలవా? అని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు షేక్ కుర్బాన్ అలీ మండిపడ్డారు.




# విద్యార్థులకు చదువులతో క్రీడలు శారీరక మానసికతను చైతన్య పరుస్తాయి

**పాలకుర్తి జనవరి 24( ప్రజా జ్యోతి )**



విద్యార్థులకు చదువులతో క్రీడలు శారీరక మానసిక అభివృద్ధి, ఉల్లాసాన్ని చైతన్య పరుస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఎడవెల్లి సో%శీ%మల్లయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీలకు క్రీడా నిర్వహణకు పదివేల రూపాయలు బహుమతి ప్రధానం చేశారు. క్రీడలను ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి ప్రారంభించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్ , సో%శీ%మల్లు ,బలరాం, నరసింహమూర్తి, వెంకటయ్య, మెహరున్నిసా బేగం, మాలతి, అన్నపూర్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి స్వాధీనం

**ముగ్గురు వ్యక్తుల నుండి 63 వేల గంజాయి స్వాధీనం అరెస్ట్**

**మంగపేట, జనవరి 24(ప్రజా జ్యోతి ):**గంజాయి తరలిస్తు తున్న ముగ్గురిని పట్టుకొని వారి నుంచిరూ. 63 వేల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఏటూరునాగారం సీఐ. ఎ.శ్రీనివాస్, ఎస్ఐ టీవీఆర్.సూరి తెలిపారు. శుక్రవారం స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేట పోలీసులు గురువారం రాత్రి కమలాపూర్ ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు కదలికలు అనుమానాస్పదంగా ఉండడంతో వారిని విచారించగా వారు మొరం కుమార్ తండ్రి మాసయ్య( 25) వాజేడు మండలం, వావిలాల సంతోష్, తండ్రి పోషాలు, వయసు (24) వెంకటాపురం నరం దాసరి ప్రవీణ్ కుమార్ తండ్రి బాలు, వయసు( 19) వెంకటాపురం అని తెలిపారు. వారి దగ్గర ఉన్న బ్యాగ్ చెక్ చేయగా దాంట్లో 2.5 కేజీ కిలోల గంజాయిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.శుక్రవారం వారిని జ్యుడీషియల్ కస్టడీ కు పంపినట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.63 వేలు ఉంటుందని తెలిపారు. గంజాయి పట్టుకున్న పోలీస్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని తల్లిదండ్రులు వారిని గుర్తించి సరైన మార్గంలో పయనించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి అమ్మిన సేవించిన కఠిన చర్యలు తప్పవని గంజాయి అమ్మకాలు, రవాణా చేసే వారి వివరాలు తెలిపిన వారికి భారీ పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. వివరాలను కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందని సీఐ తెలిపారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ చుక్కయ్య, కానిస్టేబుల్స్ మోహన్ ,ప్రసాద్, చంద్రమోహన్ లు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో నరేంద్రుడు

**– బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి**

**మొగులపల్లి జనవరి 24 ప్రజా జ్యోతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నాడని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి నాయకత్వంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోరే రవీందర్ రెడ్డి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు చెప్ప శేషగిరి యాదవ్ లు హాజరైనారు. అనంతరం వారు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్ 26న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించి..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ఇచ్చి ఎంతో గౌరవించారని, అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేసి ప్రధాని నరేంద్ర మోడీకి అంబేద్కర్ పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పాలనలో భారత రాజ్యాంగాన్ని



వారికి అనుకూలంగా మార్చుకునేందుకు 75 సవరణలు చేశారన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం మాత్రం భారత రాజ్యాంగంలో..భారతదేశ అభివృద్ధికై కేవలం ఎనిమిది సవరణలు మాత్రమే చేశారన్నారు. రాజ్యాంగ వర్తమానానికి మరియు భవిష్యత్తుకు నరేంద్ర మోడీ మార్గదర్శి అని, ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత్ ను నిర్మించడమే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమ్మరి లచ్చమ్మ-సారయ్య, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బండారి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు బండారి శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వంగ రవి, బిజెపి నాయకులు రాస భిక్షపతి, బండారి తిరుపతి, బోయిని కుమారస్వామి, పొడిశెట్టి రవి, సామల తిరుపతిరెడ్డి, చిలుకమారి రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.

## బాలికల శ్రేయస్సుకు పాటుపడాలి




**తొర్రూరు, జనవరి 24 ( ప్రజా జ్యోతి )**

బాలికల శ్రేయస్సుకు అందరూ పాటుపడాలని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం జిల్లా అధ్యక్షుడు దొనికెన కుమారస్వామి తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకులంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.... నవసమాజ ఆడపిల్లలను చదివించడంతో పాటు, వారి రక్షణకు సమాజం కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఆడపిల్లలు , మహిళలు కష్టం కలిగితే 108, 100కు సమాచారం అందించాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు నేరమని, వీటిని ప్రోత్సహించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.లయన్స్ డాక్టర్ శారద మాట్లాడుతూ..గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం అమలులో ఉన్నప్పటికీ పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలియగానే గర్భస్రావం చేయించడం ఇప్పటికీ కొనసాగడం దురదృష్టకరమన్నారు.డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శృతి లు మాట్లాడుతూ.... కిశోర బాలికల్లో రక్తహీనత సమస్యగా మారిందని, దానికి పోషకాహారం తీసుకోవడమే పరిష్కారం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సై చొరవతో స్పీడ్ బ్రేకర్ తొలగింపు

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 24,** మండల కేంద్రంలోని తిరుమలాపూర్ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండడంతో శుక్రవారం ఎస్సై జి శ్రావణ్ కుమార్ జెసిబి సాయంత్రం తొలగించారు




## ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

**మహాముత్తారం,జనవరి 24. ప్రజాజ్యోతి**

యామన్ పల్లిలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.పథకాలకు ఎంపికైన వారి వివరాలను పరిశీలించారు.ఇంకా పథకాలకు ఎంపిక కాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ డిప్యూటీ తహశీల్దార్ సందీప్ లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 28న పట్టుబడిన వాహనాల వేలం

**తొర్రూరు, జనవరి 24 ( ప్రజా జ్యోతి )**

ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 28న పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ ఏ ఈ ఎస్, తొర్రూర్ స్టేషన్ ఇన్చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూరింటెండెంట్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు వాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 28న ఉదయం 8 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో 50 శాతం డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజలను గందరగోళం చేస్తున్న గ్రామసభలు

**ఆశల పల్లకిలో ఊరేగుతున్న ప్రభుత్వం**

**వర్ధన్నపేట జనవరి 24 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు పూర్తిగా విఫలం అయ్యాయని వర్ధన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి మార్గం భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు తుల్లా కుమారస్వామి మాట్లాడుతూ ... ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు తీసుకొని ప్రభుత్వ అధికారులతో ఇంటింటి సర్వే చేపట్టి పోలీసుల సమక్షములో గ్రామసభలు పెట్టుకొని కేవలం పేర్లు మాత్రమే చదివి వినిపించారు తప్ప. ఏ ఒక్కరికీ కూడా మంజూరు పత్రం ఇవ్వకుండా కేవలం స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తుల్ల కుమారస్వామి,ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్



కొమండ్ల ఏలేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తోటకురిరాజమణి, భానోతు అనిత శ్రీనివాస్, పూజారి రఘు సుజాత,కోఆప్షన్ ఎండి అజీమ్,జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అయిత ఏకాంతం,మండల యూత్ అధ్యక్షులు పొనుగోటి చంద్రరావు, ఎరుకొండ వేణుగోపాల్ రావు, మాజీ ఎంపీటీసీ మార్థ సారంగపాణి ,కొండేటి సంపత్, తోటకూరి శ్రీధర్, కొండేటి భాస్కర్, మల్లేపాక అశోక్, పిట్టల రాజు, జగిర్ల వీరాస్వామి, తుమ్మల శ్రీధర్ , గిరిజన యూత్ నాయకులు పాల్గొన్నారు...

## ఫిబ్రవరి 7న హైదరాబాదులో లాంగ్ మార్చ్ మహా మాదిగ సంస్కృతిక ప్రజా ర్యాలీ విజయవంతం చేయండి

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ ఎం ఎల్ ఎఫ్ సంఘీభావ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించి అనంతరం.ఎం ఎల్ ఎఫ్ సంఘీభావ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బొట్ల పవన్ మాదిగ ఎం ఎల్ ఎఫ్ డివిజన్ నాయకులు కార్యక్రమానికి సభాధ్యక్షులు వివరించగా ముఖ్య అతిథులుగా దళితరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. దండోరా దళపతి మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం జరగాలని ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాడు. దానిలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో లాంగ్ మార్చ్ లక్షల డబ్బులు వేల గొంతుల మహా మాదిగ సాంస్కృతిక ప్రజా ర్యాలీని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నాం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ప్రపంచానికి మన గోడు వినబడేలా లాంగ్ మార్చ్ లక్షల డబ్బులతో భారత దేశం లో మరో లాంగ్ మార్చిలా మన ప్రజాప్రదర్శన మహా ర్యాలీ జరుగుతుంది మనకు సంఘీభావంగా వస్తున్న ప్రజాస్వామ్యక వాదులు. మేధావులు కవులు కళాకారులు. . హైదరాబాదుకు వస్తున్నారు కనుక మాదిగ జాతి ప్రజలు స్వచ్ఛందంగా కదలాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లక్ష డప్పుల కార్యక్రమం అది ప్రపంచ రికార్డు సృష్టించబోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే ప్రపంచంలో ఇంతకుముందు ఎన్నడు జరగని సాంస్కృతిక ప్రదర్శన జరుపబోతున్నాం. మాదిగ హక్కుల సాధనకై మొదలైన ఈ ఉద్యమం నేడు మానవ హక్కుల సంగ్రామంగా ముందుకు సాగుతుంది. ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్షల డబ్బుల వేల గొంతుల మహా ప్రజా ప్రదర్శన లో ప్రపంచం మొత్తం ఎవరు ఈ మాదిగ జాతి ప్రజలు అనుకొనే విధంగా కదరాలని ప్రజలకు విజ్ఞప్తి. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు ఉద్యమకారులు కొంగర రాజు మాదిగ. కందికట్ల వీరేశం మాదిగ. మిట్ట గడుపుల కృష్ణ మాదిగ. మహంకాళి ప్రభాకర్ మాదిగ. దూడల సాంబయ్య ఎం ఎల్ ఎఫ్ ప్రతినిధులు రాజు రవి సూరి వినోద్ పాల్గొన్నారు.



## పేద ప్రజల అభివృద్ధి ఇందిరమ్మ ప్రజా పాలన ముఖ్య లక్ష్యం

**గుంటి వీర ప్రకాష్**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన వార్డు సభ ఈరోజు నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ6 గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా అర్హులైన ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించిన దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 24వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దశలవారీగా ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణ నిరంతరంగా కొనసాగుతుందని , పేద ప్రజల అభివృద్ధి ఇందిరమ్మ ప్రజాపాలన ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు క్లస్టర్ ఇన్చార్జి ఏ రాజేశ్వరరావు డిటి వార్డు ఇంచార్జ్ కుంకీసా అజయ్ వార్డు ఆఫీసర్ మౌనిక రికార్డ్ అసిస్టెంట్ పురుషోత్తం 24 వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ అధికార ప్రతినిధి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుంటి వీర ప్రకాష్ 24వ డివిజన్ అధ్యక్షులు కోల చరణ్ నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నూనె పద్మ జనగాం కుమారస్వామి జానకమ్మ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## మొగుళ్ళపల్లి గ్రామ సభలో గందరగోళం

**- అనర్హులను ఎంపిక చేశారంటూ అధికారులను నిలదీసిన ప్రజలు**
**- ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడంతో గ్రామసభ నుండి వెళ్లిపోయిన అధికారులు**

**మొగుళ్లపల్లి జనవరి 24 ప్రజా జ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన గ్రామసభ గందరగోళంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో అర్హుల జాబితాను ప్రకటిస్తున్న క్రమంలో..అనర్హులకు సంక్షేమ పథకాలు ఏలా అమలు చేస్తారని ప్రజలు అధికారులను నిలదీశారు. ఉద్యోగస్తులకు, భూములున్న వారిని ఎంపిక చేశారంటూ..అర్హత జాబితా పై అభ్యంతరాలు తెలుపుతూ..అర్హులైన వారిని ఎందుకు గుర్తించలేదని గందరగోళం చేశారు. మరోవైపు సంక్షేమ పథకాల జాబితాలో



పేర్లు లేని వారి నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. గ్రామసభ సజావుగా జరిపేందుకు అధికారులు ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వారు వినపకపోవడంతో చేసేదేమీ లేక అధికారులు గ్రామసభ నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి సునీత, తహసిల్దార్ సునీత, ఏపీవో ఆలీ, ఆర్ ఐ సురేందర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ గ్రామ సభకు హాజరైన వారిలో ఉన్నారు. ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామసభ వద్ద వైద్య శిబిరం



**వాజేడు, జనవరి 24, ప్రజాజ్యోతి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ఆదేశాల మేరకు వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మొరుమూరు గ్రామపంచాయితీ పరిధిలోగల ప్రగల్లపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఏఎన్ఎంలు కన్యాకుమారి, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**వాజేడు, జనవరి 24, ప్రజాజ్యోతి:** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ఈనెల 31 లోగా క్లియర్ చేయాలని వాజేడు మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ సిఆర్టిలకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని, పర్యవేక్షణ పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ ఎండిఎం బిల్లులు విడుదల చేయాలని, అలాగే గిరిజన సంక్షేమ ఆశ్రమ జూనియర్ కాలేజ్ కాంట్రాక్ట్ లెక్చరర్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీఓ నెంబర్ 317 బాధ్యత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే నన్ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచారని అందుకు అనుగుణంగా నేను ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించకుండా పనిచేసే ఉపాధ్యాయుల



వృత్తి గౌరవాన్ని పెంచే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, ములుగు జిల్లా అధ్యక్షుడు పోడియం సమ్మయ్య, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, సిఆర్టి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొదెం రవీందర్, టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా కోశాధికారి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కే.చెంచయ్య, పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది సభ విజయవంతం చేయండి

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**మరిపెడ,జనవరి24(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 25వ తేదీన సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ సభ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభను కార్మిక కర్షక శ్రామిక పేద బడుగు బలహీన వర్గాల అనగారిన వర్గాల ప్రజలు వామపక్షవాదులు హాజరై జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అదేవిధంగా సిపిఐ జిల్లా మాజీ ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని రానున్న భవిష్యత్తు రోజుల్లో జిల్లాలో సిపిఐ పార్టీ ఒక బలమైన శక్తి నిరంతరం ప్రజల మధ్యన ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఈ శతాబ్ది బహిరంగసభకుముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూన నేనే సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు కావున కమ్యూనిస్టు వాదులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్, యాకన్న,సమ్మయ్య,లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేసు శ్రీనివాస్ పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు

**నర్సంపేట/ప్రజాజ్యోతి**

బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాతృమూర్తి రేసు నర్సమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు నర్సంపేటలో నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి నాయకులు. వారితో ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నరసింహా రాములు, గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి, కొంపెల్లి రాజేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడీ మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), ఠాకూర్ నాగరాజు సింగ్, శీలం సత్యనారాయణ, పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్



శివాంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, వాల్లాజీ నరేందర్, తౌటం నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్, గంధం రాజు యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, బానోత్ రాజేందర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, వేల్పుల విక్రమ్, పులిపాక అశోక్, గుగులోతు నరేష్, సురేష్,జన్ను క్రాంతి, బషీకే శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల జనవరి 24 ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి సమస్యను ప్రజలకు చేరవేస్తూ ఎలక్ట్రానిక్ రంగంలో అతివేగంగా దూసుకెళ్తున్న పత్రిక మిత్రులను అభినందిస్తూ మండలంలోని పత్రిక మిత్రులందరు కలిసికట్టుగా ఉండి ప్రతి సమస్య ఆసక్తి చూపుతూ ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల ఎస్సై సుధాకర్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా నాయకులు టీఆర్ఎస్ మండల నాయకులు బిజెపి నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ మరియు బిఎస్పి నాయకులు మరియు ఎంఎస్పి నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభాన్ని విజయవంతం చేశారు.



## నర్సంపేట డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** డ్రైవర్స్ డే సందర్భంగా నర్సంపేట డిపో ఆవరణలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ డ్రైవర్లకు గులాబీ పుష్పాలు, అరటిపండ్లు అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నర్సంపేట పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు డిపో ఉద్యోగులతో కలిసి పట్టణంలో సేఫ్ డ్రైవింగ్ సేవ్ లైఫ్ అనే నినాదాలు చేసుకుంటూ ప్లకార్డులతో రోడ్డు మీద వెళ్లే వాహన డ్రైవర్లకు గులాబీ పుష్పాలు అందించుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం డిపో ఆవరణలో కార్యక్రమంలో రోడ్డు భద్రతా నియమాలు అందులో డ్రైవర్ల పాత్ర అనే అంశం మీద వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాండ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మరియు డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎం. ఎఫ్ ప్రభాకర్, సూపర్ వైజర్లు,సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి,ఆఫీస్ స్టాఫ్, ఉద్యోగులు వెంకటేశ్వర్లు, బండి బాబు, రవీందర్, శశిధర్, సాంబయ్య మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆందోళన వద్దు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి

**– వడ్లమూడి దుర్గాప్రసాద్**

**గార్ల, జనవరి 24(ప్రజా జ్యోతి)**

ాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాల అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలలో భాగంగా నేడు గార్ల గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాలు,ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యం తో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు.,గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు... మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ గార్ల ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు... రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర



ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామి ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు..అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా దగ్గరకు వచ్చి అడగండి సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకొని రండి తక్షణమే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకుంటానని బహిరంగంగా తెలియజేశారు...

# ములుగు జిల్లాలో నూతన మండలంగా మల్లంపల్లి

**నూతన మల్లంపల్లి మండలం ప్రారంభించిన మంత్రులు సీతక్క సురేఖ**

**– నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో నూతన తహశీల్దార్ కార్యాలయంను రాష్ట్ర పంచాయితీ రాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ,ఎంపీ బలరాం నాయక్,జిల్లా కలెక్టర్ దివాకర,డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలసి ప్రారంభించారు.అంతకు ముందు 33 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గోదాంను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లంపల్లి మండల ప్రజలు మంత్రులకు ఎంపీకి భారీ గజమాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖ మాట్లాడుతూ..ములుగు మండలం పరిధి మల్లంపల్లి, రాంచంద్రాపురం,భూపాల్ నగర్,మహ్మద్ గౌస్ పల్లి దేవనగర్,శ్రీనగర్,శివతండ, ముద్దునూరుతండ,గుర్త్తూరు తండ,కొడిశలకుంట పంచాయతీలతో మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు,అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్ జీ,ఆర్డీఓ వెంకటేష్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు పిఏసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి,వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, డిసిఓ సర్దార్ సింగ్, ములుగు తహశీల్దార్ విజయ భాస్కర్,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నిరాహార దీక్షకు బిజెపి మద్దతూ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 24:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ ధర్మల్ ప్రాజెక్టులో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపీపి జేఏసీ చైర్మన్ కన్వీనర్లు అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి గారు మరియు జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి గారు వీరికి సంఘీభావం తెలియజేయడం జరిగింది అనంతరం కీర్తి రెడ్డి గారు మాట్లాడుతూ వీరి యొక్క న్యాయమైన డిమాండ్స్ ని ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు యజమాన్యం వెంటనే అమలు చేయాలని వీరికి భారతీయ జనతా పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు గారు నాయకులు పూర్ణచందర్ నరేందర్ రమేష్ సాయి రాజశేఖర్ కృష్ణారెడ్డి శివ వేణు రాజు రాకేష్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.



# ఇల్లంద అంగన్ వాడి సెంటర్లలో బాలల దినోత్సవం



**వర్ధన్నపేట జనవరి 24 (ప్రజా జ్యోతి ):** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇల్లంద అంగన్వాడి సెక్టార్ ఇల్లంద 1 ,2, 3, సెంటర్లోని ప్రీ స్కూల్ పిల్లల్ని బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వర్ధన్నపేట సి పి డి ఓ అధికారి డేబోరా సూపర్వైజర్ చంద్రకళ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆడపిల్లలను బాగా చదివించాలని ఉన్నత స్థాయిలో ఎదిగే విధంగా చూడాలని ఆడపిల్లలు ఇంటికి దీపం అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. పిల్లలను భేటీ బచావో– భేటీ బడావ్ కార్యక్రమం నిర్వహించి వారిని ర్యాలీ తీయడం జరిగింది. ఆడపిల్ల అనే తెలియగానే బృణ హత్య చేయకుండా వారిని కాపాడుకోవాలి వారిని తొందరగా పెళ్లిళు చేసి వారిని భారం అనుకోకూడదు. బాల్య వివాహాలు చేయకూడదని అన్నారు. ఈ సృష్టికి మూలం అమ్మ అటువంటి అమ్మతనాన్ని కడుపు పొత్తుల లోనే ప్రాణాలు తీస్తున్నారు. ఆడపిల్లని అమ్మల భావించి హక్కున చేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు ఇల్లంద అంగన్వాడీ టీచర్స్ మాధవి, భారతి ,భాగ్యలక్ష్మి ,అంగన్వాడీల ఆయాలు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబాన్ని పరమార్శించిన కోటగిరి



**టేకుమట్ల జనవరి 24 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం ఇటీవల మరణించినారు.వారి చిత్రపటానికి, నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి, కాంగ్రెస్ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్,మండల నాయకులు బిక్కినేని సంపత్ రావు, పోలుదాసరి రాజేశం, మహేందర్ రావు, సంగి సమ్మయ్య,కుమార్,సురేష్,సంపత్,రాజ్ కుమార్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

**టేకుమట్ల జనవరి 24 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన పారిపెల్లి రాములు కుమారుడు కీర్తిశేషులు శ్రీకాంత్ ప్రథమ వర్ధంతికి హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు,కత్తి సంపత్ గౌడ్,వంగ నరేష్,రాచమల్ల సంపత్,తోట మొండయ్య,బొడ్డు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బోర్ నర్సాపూర్ గ్రామ సభలో గ్రామ ప్రజల నిరసనల వెల్లువ

**మంగపేట, జనవరి 24(ప్రజా జ్యోతి ):**ములుగు జిల్లా మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అందరు కలిసి గ్రామం లోని పలు సమస్యలైన నూతన రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్ళు,అనేక సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిగా ప్రభుత్వ అధికారులు స్పందించక పోవడంతో బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మూగల రమేష్, మండల షోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,యూత్ నాయకులు సంకోజ్ ప్రశాంత్,గ్రామ షోషల్ మీడియా ఇంచార్జ్ మూగల రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని



ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వ అధికారులకు, ప్రత్యేక అధికారికి తెలిజేశారు.

# డోర్నకల్ జంక్షన్ కేంద్రంగా డ్రైపోర్టు ఉపాధి,అభివృద్ధికి సాధ్యం..

**డోర్నకల్ జనవరి 24 (ప్రజాజ్యోతి)...**

డోర్నకల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే సూచనలతో మీడియాతో మాట్లాడారు.. ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.నలువైపుల జాతీయ రహదారులు,గూడ్స్ రవాణాకు అనువైన రైలు మార్గం ఉందన్నారు.డ్రైపోర్టుకు అన్ని విధాలా డోర్నకల్ రైల్వే జంక్షన్ అనుకులంగా ఉంటుందన్నారు. నీటివనరులు, భూములు, సెంట్రల్, అంతర్జాతీయ ఉద్యోగస్తులకు వసతులకు ఖమ్మం,మహబూబాబాద్ జిల్లా కేంద్రాలు సమీపంలో ఉన్నాయని తెలిపారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అభివృద్ధిలో వెనుకబడిన డోర్నకల్ కు జీవచ్ఛావాలు వస్తాయన్నారు.డ్రైపోర్టు నెలకొల్పుటకు కలిసికట్టుగా శాయశక్తులు ఒడ్డుతామన్నారు.డోర్నకల్ జంక్షన్ కేంద్రంగా డ్రైపోర్టు ఏర్పాటుతోనే



ఉపాధి,అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. పుర చైర్మన్ వీరన్న,జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్,ఎల్లావుల హరికృష్ణ, మాదా శ్రీనివాస్,రెడ్డబోయిన శంకర్,తారాచంద్,ఖాదర్ బాబా,ప్రవీణ్, లక్ష్మణ్,నంద,వెంకన్న,నాని తదితరులున్నారు.

# చిన్న మినీ జాతర అని చిన్నచూపు వద్దు

**– భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి**

**– భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం**

**– జాతర విజయవంతనికి అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**– మంత్రులు కొండ సురేఖ, సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వచ్చే ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే మినీ మేడారం జాతరపై సంబంధిత అధికారులు చిన్న చూపు వద్దని,భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పర్యావరణ,అటవీ,దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ,పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మంత్రులు కొండ సురేఖ, సీతక్కలు మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు.అనంతరం రానున్న శ్రీ మేడారం సమక్క సారలమ్మ చిన్న మినీ జాతరను పురస్కరించుకొని మంత్రులు కొండా సురేఖ,సీతక్కలు తాడ్వాయి ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో దేవాదాయ శాఖ కమిషనర్ ఈ.శ్రీధర్,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శభరీష్,ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా,జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. మినీ మేడారం జాతరకు దాదాపు 40 భక్తులు అమ్మవార్లను దర్శించుకునే అవకాశం ఉందని, అమ్మవార్లను దర్శించుకున్న సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.అంగరంగ వైభవంగా జరిగే మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ..మినీ మేడారం జాతర అని చిన్న చూపు చూడకుండా అన్ని శాఖల అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నం కావాలని సూచించారు.ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు,గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు,నిరంతరం విద్యుత్ సరఫరా,త్రాగునీరు సరఫరా చేయాలన్నారు.మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సంధ్యా రాణి,అసిస్టెంట్ కమిషనర్ సునీత,ఈఓ రాజేందర్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,ఇంజనీరింగ్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశం

**వర్ధన్నపేట జనవరి 24 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట పురపాలక సంఘ వార్డు కౌన్సిలర్లుగా పదవికాలం విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుక్రవారం వర్ధన్నపేట పట్టణం పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించిన పాలకవర్గ వీడ్కోల సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు తో కలసి రవీందర్ రావు, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లందరినీ శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ అంగోతు అరుణ, ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, దేవస్థానం చైర్మన్ కమ్మ గోని ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వైస్ చైర్మన్ కొమండ్ల ఎల్లెందర్ రెడ్డి, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మార్వో, ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# బాస్కెట్ బాల్ లో గార్ల బాలికల జట్టు కి ప్రథమ బహుమతి

**గార్ల, జనవరి 24(ప్రజా జ్యోతి)**

శ్రీ చైతన్య గ్లోబల్ విష్ణ స్కూల్ ఆధ్వర్యములో ఈరోజు జరిగిన ఉడాన్ స్పోర్ట్స్ పెస్ట్ లో మొదటి బహుమతి బాలికలు విజేతలు గా గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ కి చెందిన బాలికలు చక్కటి ఆటను కనబరిచి మొదటి బహుమతిని సాధించారు.గార్ల బాస్కెట్ బాల్ సెక్రటరీ సూత్రపు జయశంకర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలంలో ఎంతో మందిని గార్ల బాస్కెట్ బాల్ నుండి జాతీయ స్థాయి కి ఆడిన వారు ఉన్నారు .గత రెండు సంవత్సరాల నుండి బాలికలు కు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం తో ఇప్పుడు బాలికలు బాస్కెట్ బాల్ లో అత్యంత ఆట కనబరచడం సంతోషం గా ఉంది.అని ప్రకటన లో పేర్కొన్నారు . గార్ల బాస్కెట్ బాల్ బాలికల జట్టు ను గార్ల సబ్ ఇన్స్పెక్టర్ రియాజ్,గార్ల సొసైటీ చైర్మన్ దుర్గా ప్రసాద్,సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ రామన్న,వైస్ చైర్మన్ నాగభూషణం,ప్రెసిడెంట్ చలమల నటేష్,వైస్ ప్రెసిడెంట్ కత్తుల ప్రశాంత్, తొడేటి రాము, గిన్నారపు శేఖర్,సెక్రటరీ సూత్రాపు జయ శంకర్,జాయింట్ సెక్రటరీ ఉప్పరి శ్రీనివాస్, ఉమేష్(కోచ్), బూర్ల చంద్రశేఖర్,కోశాధికారి రావుక ఆశిష్ జైన్, ఎక్స్యూటివ్ మెంబెర్స్,పవన్ సుమంత్,గద్దపాటి నరసింహారావు,మహేష్ ,రెఫరీ, ఇజాస్,రాజశేఖర్,జిల్లా నాగరాజు,క్రాంతి,వినోద్,సుమన్, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

# వ్యాసరచన పోటీలలో విజేతలుగా లిటిల్ మైండ్ హై స్కూల్ బుడతలు

**డోర్నకల్ జనవరి 24 (ప్రజాజ్యోతి)....**



డోర్నకల్ మండలంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో పాఠశాలలో, ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎస్సె రైటింగ్, వ్యాస రచన పోటీల్లో, చిలుకోడు లిటిల్ మైండ్ స్కూల్ పాఠశాల,విద్యార్థిని టి మానస మండల స్థాయిలో ప్రథమ స్థానం, వ్యాసరచన పోటీలలో మహేశ్వరి, ద్వితీయ స్థానం సాధించిందని. స్కూల్ యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గోగుల మల్సూర్ డైరెక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ, విద్యార్థి ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు చాలా అవసరమని వారు తెలిపారు. శనివారం నియోజకవర్గస్థాయి మరిపెడలో జరగబోయే పోటీలలో కూడా ఘన విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయి

**– వెంకటాపూర్ ఎంపిడిఓ రాజు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట,వెంకటాపూర్ పాలంపేట గ్రామంలో శుక్రవారం గ్రామసభ జరిగింది.ఈ కార్యక్రమానికి వెంకటాపూర్ మండల ఎంపిడిఓ రాజు హాజరై మాట్లాడారు.ప్రభుత్వం ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం రోజు ప్రారంభించనున్న రైతు భరోసా,ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి గ్రామసభలో అర్హుల పేర్లు చదివి వినిపించారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా,రైతు భరోసా, అర్హత ఉండి రానివారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దుర్గాప్రసాద్, రేవతి,పాలంపేట ఏఈఓ పోలెపాక సునీల్ కుమార్, ఎస్సై జక్కుల సతీష్,కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టెకోల్ల వెంకటేష్,ఎస్టీ సెల్ అద్యక్షుడు మూడ్ వీరేష్, గ్రామ కమిటి అధ్యక్షుడు కొండ తిరుపతి,మాజీ ఎంపిటిసి బానోత్ భాస్కర్, సీనియర్ నాయకుడు బండ్ల రాజయ్య,బీరెల్లి మనోజ్, దశరథం,చిర్ర వీరస్వామి, అజ్మీర రమేష్,నక్క సదయ్య,చిర్ర గణేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాపురం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**– పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**– పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి**

**– ఎమ్మెల్యేకు ముందస్తు పుట్టినరోజు వేడుక**

**– కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు**



**వెంకటాపురం జనవరి 24 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు శుక్రవారంతో ముగియనుండగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు వెంకటాపురం,వాజేడు మండలాల్లో జరుగుతున్న ఆఖరిరోజు గ్రామసభల్లో పాల్గొనడానికి రెండు మండలాల్లో పర్యటించారు.శనివారం ఎమ్మెల్యే పుట్టినరోజు కాగా ఒకరోజు ముందుగానే వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,సీనియర్ నాయకులు పిఏసిస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేత కేక్ కటింగ్ చేయించి నాయకులు,కార్యకర్తలు ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం(టిఎస్ఏటిఎఫ్)టీచర్స్ యూనియన్ కాలమానిని ఆవిష్కరించారు. అక్కడినుండి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు రకాల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఇందిరమ్మ పథకాల మంజూరు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని తెలిపారు.గ్రామ సభలో ప్రకటిస్తున్న లబ్ధిదారుల జాబితాలో తమ పేరు రాలేదని ఆందోళన చెందొద్దని లిస్టులో పేర్లు రానివారు మరలా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.పథకాల మంజూరు విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మద్దని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. అర్హుల ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.గ్రామసభలలో స్థానికుల సలహాలు,సూచనలు తప్పనిసరిగా తీసుకోని,నిజమైన లబ్ధిదారులకు నష్టం జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు.జడ్పీఎస్ ఉన్నత పాఠశాలకు సినాప్సిస్ వారి ఆర్థిక సహాయంతో యునైటెడ్ వే ఆఫ్ అనే సంస్థ ద్వారా స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలోని వెనుకబడిన ప్రాంతమైన వెంకటాపురం జడ్పిఎస్ఎస్ పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం జరిగింది.దీనిలో భాగంగా పాఠశాలకు పది కంప్యూటర్లతో కూడిన కంప్యూటర్ ల్యాబ్, పరికరాలతో కూడిన సైన్స్ ల్యాబ్,విద్యార్థుల పట్టణ అభివృద్ధిని మెరుగుపరచడానికి లైబ్రరీ పుస్తకాలు,క్రీడల్లో నైపుణ్యం కోసం క్రీడా సామాగ్రి,30 బెంచీలు,దూర ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు 20 సైకిళ్లను,నీటి కొరతను దృష్టిలో పెట్టుకొని ఆర్వో వాటర్ ప్లాంట్ ను,పాఠశాల సుందరీకరణలో భాగంగా పెయింటింగ్,బాల బాలికల మూత్రశాలలను మరమ్మతులు చేయించడం జరిగింది.మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించి వాటిని అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.20 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సైకిళ్లను పంపిణీ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు పట్టణ నైపుణ్యంతో పాటు క్రీడా నైపుణ్యం,సాంకేతిక రంగంలో కూడా విద్యను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,పాల్గొన్నారు.ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంకటాపురం సి.ఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల.తిరుపతిరావు ఆధ్వర్యంలో సివిల్ పోలీసులు,సిఆర్పిఎఫ్ జవాన్లు భారీ బందోబస్తు నిర్వహించారు.

## స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే గ్రామ సభలు

**ఎన్నికల హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి**

**భూ కబ్జాలు అరికట్టకపోతే భూ పోరాటాలు తప్పవు**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే గ్రామ సభలలో అర్హుల జాబితా అని ప్రకటిస్తూ లబ్ధిదారులను గుర్తించకుండా పథకాల అమలుకు పూనుకోకుండా ప్రచార ఆర్భాట చేస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎన్నికల హామీల అమలుపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే లబ్ధిదారులను గుర్తించి అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు.ఈరోజు ఎంసీపీఐ(యు) యువజన ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ఈర్ల రాజు అధ్యక్షతన స్థానిక నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఆరు గ్యారెంటీ ల అమలు అందని ద్రాక్ష గానే మిగిలిందన్నారు ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలుకు పూనుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇండ్లు స్థలాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని మరోవైపు పేదలకు చెందాల్సిన వివిధ రకాల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతూ రియాల్టర్లు అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్న పట్టించుకునే నాధుడే లేడన్నారు. పైగా ప్రభుత్వ భూమి రక్షించాల్సిన అధికార పార్టీ నాయకత్వమే కాపాడాలని ప్రకటనలు గుప్పించడం చోద్యంగా ఉందన్నారు. గ్రామ సభలలో లబ్ధిదారుల జాబితాను గుర్తించి పథకాలను వర్తింప చేయాల్సింది పోయి కేవలం ప్రచార సభలుగా మార్చి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అధికార పార్టీ నిరసనల పేరుతో ఉనికి కాపాడుకునేందుకు టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తున్నాయని ఈ క్రమంలో అసలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచి ప్రజాపాలనగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు లేకపోతే ప్రజా పోరాటాలు తప్పవని భూ కబ్జాలకు వ్యతిరేకంగా భూ పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల యాకయ్య మోటం సురేష్ బండారు మల్లేష్ బంగారి సందీప్ కసుబాల సతీష్ కాజా మియా రాజు శివ వెంకన్న ముత్తయ్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల కొట్టం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎస్.ఆర్.ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ,జనవరి 24, ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు, ముస్లిం కులస్తుల వినతి మేరకు తన సొంత నిధుల తో కూడిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీరీల కొట్టం ఆసరాకన నిర్మాణం పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి పార్టీ నాయకులు ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీను, సోమన్న, చన్నబోయిన యాకయ్య, బూడిద శ్రీధర్, ఎండీ ఖలీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవ సభను విజయవంతం చేయండి

**ఛలో మానుకోట**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్**



**గార్ల, జనవరి 24(ప్రజా జ్యోతి):** మద్దివంచ గ్రామంలో సిపిఐ గ్రామ శాఖా సమావేశం లావుడ్య భీముడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈ నెల 25 తేదిన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను విజవంతం చేయాలనీ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు భారత కమ్యూనిస్ట్ పార్టీ అంతరాలు లేని సమసమాజ లక్ష్యం కై రష్యా విప్లవ స్ఫూర్తి తో1926 డిసెంబర్ 26న ఆవిర్భావించి భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని అన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ ప్రఖ్యాత గావించిన ఉద్యమం అని అన్నారు ఈ సందర్భం గా సాయుధ పోరాట నేత మహబూబాబాద్ సిపిఐ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ తీగల సత్యనారాయణ రావు గారి విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని దీనికి మానుకోట జిల్లా నలుమూలల నుండి ప్రజలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్,శాఖా కార్యదర్శి ధూపాటి జనార్ధన్, కట్టబోయిన భిక్షమయ్య,ఇల్బూరి వెంకన్న,పిచ్చయ్య,భీమ్లు, రమేష్, కృష్ణయ్య,బిక్షం,వెంకన్న, పుల్లయ్య,దాదేమియ్య,సక్కు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ షూలు పంపిణీ చేసిన ఎస్.ఆర్.ఆర్.

**రాయపర్తి, జనవరి 24, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ షూస్, టై, బెల్ట్, టీ షర్ట్, పాయింట్ లు పంపిణి . రాయపర్తి మండలం మొరిపిరాల, కాట్ర పెల్లి గ్రామల లో ప్రభుత్వ పాఠశాల అయిన ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టీ షర్ట్ పాయింట్, టై, బెల్ట్ లను విద్యార్థులకు పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పారుపల్లి సుధాకర్ రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, నాగపూరి అశోక్ గౌడ్, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి పార్టీ నాయకులు ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,లి స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ లిఅనిరెడ్డి యాకుబ్ రెడ్డి, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు ఏనుగు కుమార్, డిష్ వెంకన్న, బొమ్మేర మహేష్, శ్రీనివాస్,ఉపధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

